www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 171 | సోమవారం, మార్చి 11 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## తెలంగాణ బాపు కేసీఆర్ కాదు..

# అసలైన బాపు ఆయనే..

## ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చిన సీఎం రేవంత్



**హైదరాబాద్‌క్విక్ టుడే :** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భం గా.. సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకు తానుగా తెలంగాణ బాపుగా ప్రకటించుకున్నారని.. తెలం గాణకు అసలైన బాపు సిద్ధంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశా రు. మరోవైపు.. గవర్నర్‌తో మాట్లాడి ప్రొపెసర్ కోదండరాంను శాసన మండలికి పంపిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణకు బాపునని మాజీ సీఎం కేసీఆర్ తనకు తానే చెప్పు కుంటున్నాడని.. అలా చెప్పుకునేందుకు కనీసం పోలిక అయినా ఉండాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెల ంగాణకు అసలైన బాపు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ తామే సాధించామని చెప్పుకున్నా అది అసంబద్ధమవుతుందని చెప్పు కొచ్చారు. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు కలిసికట్టుగా పోరాటం చేయటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వివరించారు.ఉద్యమంలో ఒక్క చుక్క కూడా రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామంటూ.. కేసీఆర్ పచ్చి అబద్దాలు చెప్పుకుంటారని రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబంలో రాష్ట్రం కోసం ఎవరి రక్తం చిందలేదేమో కానీ.. కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారు ఎంతో మంది రక్తాన్ని చిందించారని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంతాచారి లాంటి ఉద్యమకారులేంతో మంది మాంసపు ముద్దలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు.. గవర్నర్ తమిళిసైతో మాట్లాడి ప్రొఫెసర్ కోదండరాంను శాసన మండలికి పంపుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన ఎమ్మెల్సీగా ఉంటే శాసన మండలికే గౌరవమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో ఆదాయం దారుణంగా పడిపోయిందని తెలిపిన సీఎం.. కేవలం లిక్కర్‌పైనే రాష్ట్రం ఆధారపడేలా కేసీఆర్ పదేళ్ల పాటు పాలన సాగించారని దుయ్యబట్టారు రేవంత్ రెడ్డి.

## కేసీఆర్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి

# గ్రీన్ సిగ్నల్

- మాయావతి సంచలన ట్వీట్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక ప్రకటన
- తెలంగాణలో బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు
- క్లారిటీ ఇచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- త్వరలో సీట్ల పంపకాలపై చర్చలు



**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుపై బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తు కొనసాగుతుందని అన్నారు. ఈ విషయంలో పార్టీ అధినేత్రి మాయావతి నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. శనివారం మాయవతి చేసిన ట్వీట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారని ఆమె మరో ట్వీట్ చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి ఒప్పుకోలేదంటూ వస్తున్న వార్తలకు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెరదించారు. 'తెలంగాణ ప్రజలకు గొప్ప శుభవార్త !' అంటూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పొత్తుకు మాయావతి ఒకే చెప్పిందని అన్నారు.
'బీఎస్పీ – బీఆర్ఎస్‌కూటమి చర్చలపై నిన్న ఏర్పడిన సందిగ్ధానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ మాయావతి గారు కొద్దిసేపటి క్రితమే తెరదించారు. ప్రస్తుతం బీఆరెస్ పార్టీ దేశంలో ఏ కూటమిలో లేనందున, బీఎస్పీకి ఆ పార్టీతో పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో కలసి పనిచేయడానికి మాయవతి గారు అనుమతించారని బీఎస్పీ హైకమాండ్ తెలిపింది. త్వరలోనే పొత్తు విషయంలో తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సమక్షంలో చర్చలు జరుగుతాయి. ఈ చర్చలకు బీఎస్పీ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త శ్రీ రాంజీ గారు బెహన్జీ దూతగా హాజరు కానున్నారు.' అని ట్వీట్ చేశారు.కాగా, దేశ వ్యాప్తంగా తాము ఒంటరిగానే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం ఓ ట్వీట్ చేసారు. పూర్తి బలంతో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ క్రమంలో కూటమి, థర్డ్ ఫ్రంట్ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా యూపీలో ఒంటరిగానే పోటీ చేస్తుండటంతో.. ప్రత్యర్థి పార్టీలు తెగ ఆందోళన చెందుతున్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు

# దేశ చరిత్రలోనే లేదు

## : కోదండరాం



**హైదరాబాద్‌క్విక్ టుడే :** కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం సంచలన ఆరోపణలు చేశారు. దేశ చరిత్రలోనే కాళేశ్వరంలాగా కూలిపోయిన ప్రాజెక్టు లేదంటూ.. తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరంలో 3 పిల్లర్లు కుంగిపోవటం కాదని.. మూడు వ్యవస్థలే కుప్పకూలిపోయాయంటూ తనదైన స్టైల్‌లో విమర్శలు గుప్పించారు.
దేశ చరిత్రలోనే.. ఇప్పటివరకు కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు లేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కాగ్ సూచనలను ఏమాత్రం పట్టించుకోకుండా గత ప్రభుత్వం సొంత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరంలో 3 పిల్లర్లు కుంగిపోవటం కాదని.. 3 వ్యవస్థలు కుప్పకూలిపోయాయని కోదండరాం ఆరోపించారు. గుండు గుత్తగా ప్రాజెక్టు నిర్మాణాన్ని కాంటాక్టులకు కేసీఆర్ ప్రభుత్వం అప్పజెప్పిందని కోదండారం ఆరోపించారు.
ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం.. కాళేశ్వరం కుంగుబాటుకు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోందండరాం కోరారు. బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు పైన అసత్య ప్రచారాలు చేసి తప్పించుకుందామని ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు.

## కవిత సంచలన నిర్ణయం

## భారత జాగృతి

# కమిటీలన్నీ రద్దు

**హైదరాబాద్‌క్విక్ టుడే :** భారత జాగృతి అధినేత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత జాగృతి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు అధ్యక్షురాలు కవిత ఆదివారం ప్రకటించారు. విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు కవిత తెలిపారు. కమిటీల రద్దు తక్షణమే అమలులోకి వస్తుందని కవిత స్పష్టం చేశారు. అయితే కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, గతంలో టీఆర్ఎస్ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా మారిన నేపథ్యంలో తెలంగాణ జాగృతిని భారత్ జాగృతిగా మార్చారు కవిత. ఈ క్రమంలోనే భారత్ జాగృతి కమిటీలను వేశారు. పలు రాష్ట్రాలకు కూడా కమిటీల బాధ్యులను ప్రకటించారు.

## పంటలు

# ఎండిపోతున్నయ్..




- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- పంట చేతికొచ్చే దశలో పశువుల పాలు
- నష్టపరిహారం చెల్లించాలంటున్న అన్నదాతలు

**గుండాల, క్విక్ టుడే :** హైదరాబాద్, గుండాల, క్విక్ టుడే : ఆరుగాలం శ్రమించిన రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగులుతున్నాయి. భూగర్భ జలాలు అడగంటి పోవడంతో ఈసారి పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయి. గత సంవత్సరం కంటే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం, కాళేశ్వరం రిజర్వాయర్ రిపేరుతో రిజర్వాయర్లు, చెరువులు నిండకపోవడం వంటి పలు కారణాల వల్ల భూగర్భ జలాలు మిగతా 2లో...



## 'రైతుబంధు'పై సీఎం రేవంత్ రెడ్డి

# గుడ్ న్యూస్

**హైదరాబాద్‌క్విక్ టుడే :** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చడంతోపాటు ఆర్థిక సాయాన్ని కూడా పెంచనుంది. వర్షాకాలం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జూన్ లో రుతుపవనాలు వచ్చిన తర్వాత సాగు మొదలవుతుంది. ఆ సమయంలో వ్యవసాయనికి అవసరమైన పెట్టుబడిని అందజేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. కేవలం సాగు భూములకే ఈ సాయాన్ని అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయంలో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతు బంధు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఆర్థికంగా బలమైన వ్యక్తులకు కూడా రైతు బంధు ఇవ్వడంపై విమర్శలు వస్తుండటంతో అర్హులైనవారికి అందజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. వచ్చే వర్షాకాలం నుంచి రైతుబంధు పథకం పేరు రైతు భరోసాగా మారుతోంది. పెట్టుబడి సాయాన్ని కూడా ఎకరాకు రూ. 10వేల నుంచి రూ. 15వేలకు పెంచుతున్నారు.
రైతులకు, కౌలు రైతులకు ఇద్దరికీ పెట్టుబడి సాయం అందనుంది. ఆస్ట్రేలియాలో హైదరాబాద్ మహిళది హత్యే, భర్తే హంతకుడు రైతులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు, పెట్టుబడికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. భూమి ఉన్న ప్రతి రైతుకు సాయాన్ని అందించారు. గత వర్షాకాలం వరకు సీజన్ కు రూ. 72,910 కోట్లను అందజేసింది. రేవంత్ ప్రభుత్వం కూడా రైతుబంధును యాసంగిలో కొనసాగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు పథకాలను ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంచడం, రూ. 500కే సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేస్తోంది.




## తెలంగాణ తర్వాత సీఎం నేనే..

# ఇట్స్ మై ఛాలెంజ్..

- అదే ప్లాన్‌లో ఉన్నా: బీజేపీ ఎమ్మెల్యే

**హైదరాబాద్‌క్విక్ టుడే:** తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతుంటే.. బీజేపీ నేతలు సంచలన సవాళ్లు విసురుతూ ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాను గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి.. కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించిన బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమ ణారెడ్డి.. ఇప్పుడు మరో ఛాలెంజ్ చేసి.. ఆసక్తికర చర్చకు తెరలేపారు.తెలంగాణలో రాజకీయాలు మామూలుగా లేవు. లోక్ సభ ఎన్నికలు సమీపి స్తుండటంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల నుంచి ముఖ్య నాయకుల వరకు.. సంసిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఓవైపు అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తుంటే.. మరోవైపు బీజేపీ నేతల ఛాలెంజ్‌లు ఆసక్తిని అంతకంతకు పెంచుతున్నాయి. కాగా.. ఇప్పటికే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్.. మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ సవాల్ విసిరి.. తీవ్ర చర్చకు తెరలేపారు.

# మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే

## బీసీ సంక్షేమం, ఉద్యోగ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి 127 వ వర్ధంతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, ఉద్యమకారిణి ష సావిత్రిబాయి పూలేబీ 127వర్ధంతి పురస్కరించుకొని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న బీపీ మండల్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి మాట్లాడుతూ 19వ శతాబ్దం మొదటి భాగంలో మన సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటం చేసి ప్రజలను చైతన్యవంతులు చేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె తన భర్త ప్రోద్బలం తో చదువు నేర్చుకొని తన తోటి మహిళలకు చదువు నేర్పడం కోసం అనేక మహిళా పాఠశాలలను నెలకొల్పి వారిని విద్యావంతులను చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా నిలదొక్కుకొని సమాజాన్ని చైతన్యం చేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి దేవేందర్, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ కార్యదర్శిలు అక్కినపల్లి లక్ష్మయ్య, ఖమ్మం పాటి రాజు, దళిత కవి వేముల ఎల్లన్న, గౌడ సంఘం చెరుకు మల్లికార్జున్ గౌడ్, బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు పొగాకు నాగరాజు ,బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండె వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం దశరథ, వనం లలిత, సుజాత , సూరెడ్డి సరస్వతి సమాచార సమితి నాయకులు బండ మీద అంజయ్య,యాదవ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్ యాదవ ఉద్యోగుల సంఘం ప్రచార కార్యదర్శి బెల్లి నాగరాజు యాదవ్ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ చారి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు ఆమంచి అంజయ్య, లగడ పురం వెంకన్న, వల్ల కీర్తి శ్రీనివాస్ దుర్గయ్య, పగిలి కృష్ణ ,తిరుపతయ్య గౌడ్ బెస్త సంఘం నాయకులు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## పంటలు ఎండిపోతున్నయ్..



అంతరిస్తున్నాయి. గతంలో మాదిరిగానే వరినాట్లు వేసిన రైతన్నలకు నిరాశే మిగిలింది, చేతికొచ్చిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు పశువులను మేపడం తప్ప చేసేదేమీ లేకపోతోంది. ప్రభుత్వం స్పందించి తమకు పంట నష్ట పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి**
**సిపిఐ జిల్లా నాయకులు కుసుమని హరిచంద్ర**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తురకల శాపురం గ్రామంలో కాపర్తి ఎల్లయ్య, సురిగళ్ళ బిక్షం, కొమురయ్య సురేష్, సతీష్ ఎండిపోయిన పంట పొలాలను సిపిఐ జిల్లా నాయకులు కుసుమని హరిచంద్ర, సిపి ఐ మండల కార్యదర్శి అనంతుల రామ చంద్రయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఆరు కాలాలు ఇష్టపడి పెట్టుబడి పెట్టి దిక్కు దోచని స్థితిలో కనుల ముందే పంట ఎండిపోవడం రైతుకు కన్నీళ్లే మిగిలిస్తున్నాయన్నారు. ఎకరాకు రూ.30 వేల పెట్టుబడి పెట్టి నోటి కాడికి వచ్చిన పంట ఎండిపోతుందన్నారు. 15 రోజులు దేవాదుల కాలువ నీళ్లు అందించినట్లయితే భూగర్భ జలాలు అడుగంటి పోకుండా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అన్ని వసతులు ఉన్న కొట్లాది రూపాయలు పెట్టి వెచ్చించిన దేవాదుల కాలువ ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించి కుంటలు చెరువులు నింపాలని కోరారు. సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండి దేవాదులకు రైతులకు సాగునీరు విడుదల చేయాలని వేడుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా వదిలివేసిన కాలువలను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ ఈ మండలాన్ని పరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సీజన్లో పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసుకొని పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే హరిచంద్ర, సిపిఐ మండల నాయకులు యు కొమురయ్య, కే యోసేపు, పుల్లయ్య, భిక్షం, ఇతరులు పాల్గొన్నారు.


# భద్రాద్రి రాములోరిని దర్శించుకున్న బలరాం నాయక్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో భాగంగా భద్రాచలం విచ్చేసిన మాజీ కేంద్రమంత్రి మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ తో తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ పి.సాంబశివరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అలాగే సభ ప్రాంగణం పర్యవేక్షకులు పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాసరావు – పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలోని హైటెక్ సిటీలో ఎంఎం హైటెక్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభం





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఎం హైటెక్ సిమ్మింగ్ పూల్ ను ముఖ్యఅతిథిగా నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతమైన స్థలంలో స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేసి నల్గొండ పట్టణ ప్రజలకు అతి తక్కువ ధరలకే అందుబాటులో తెచ్చిన ఎంఎం హైటెక్ సిమ్మింగ్ పూల్ నిర్వాహకులు మీర్జా మొహమ్మద్ బేగ్ ఆదిల్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే వేసవికాలంలో తమ పిల్లలను ఈత నేర్పించాలని భవిష్యత్తులో ఎటువంటి ఆపదలకు గురికాకుండా తమ పిల్లలు ఈత నేర్చుకొని ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. స్విమ్మింగ్ చేయడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని అన్నారు. నల్గొండ పట్టణ ప్రజలు ఎం ఎం హైటెక్ స్విమ్మింగ్ పూల్ ను సద్వినియోగపరుచుకొని తమ ఆరోగ్యం పట్ల ఆత్మ రక్షణ పట్ల దృష్టి సాధించాలని కోరారు.

స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు మీర్జా మహమ్మద్ బేగ్ ఆదిల్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ట్రైనర్లతోటి సిమ్మింగ్ నేర్పిస్తున్నామని తక్కువ ధరలకే పరిశుభ్రమైన వాతావరణంలో సిమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు సద్వినియోగపరచుకొని ఆశీర్వదించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని హైటెక్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. హైటెక్ కాలనీలో గల పలు సమస్యలు ను చైర్మన్ కి వివరించారు. అనంతరం వారు సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఇబ్రహీం, సమీ, సమద్, కొమ్ము శంకర్, దుబ్బా అశోక్, దుబ్బారూప, సరస్వతి, షాహీర్ భాయ్, షామీర్, చాంద్ భాయ్, అఖిల్, సల్మాన్, నదీమ్, రైస్,అనస్, హైటెక్ కాలనీవాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
9885119830
7013672656
8106654775
Chowdariguda, Venkat Sai Nagar, Phase 1

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఛాయా సోమేశ్వర ఆలయంలో తెప్పోత్సవం





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఛాయా సోమేశ్వర ఆలయ కోనేరులో తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయ పద్ధతిలో స్వామివారి తిప్పోత్సవం కోనేరులో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ వింజమూరు లక్ష్మీ బృందం వారిచే సంగీత కచేరి నిర్వహించారు. ముఖ్య అతిథిగా నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, శ్రీనివాస్, శర్మ, కృష్ణమోహన్, హరిబాబు, సోమశేఖర్ గౌడ్, వెంకట్, శేఖర్ రెడ్డి, భరత్ రెడ్డి, రవి, రుద్రసేన, వలంటీర్స్ ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సభాధ్యక్షుడిగా పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు, పి ఆర్ టీ యు తెలంగాణ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్ ఎల్ సి సురభి వాణిదేవి ,టీ పి సి సి అధికార ప్రతినిధి, పి ఆర్ టీ యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పి ఆర్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణ, పి.వి.మనోహర్ రావు, కత్తిమండ ప్రతాప్, డా.మునీర్ అహమ్మద్ షరీఫ్, డా.అద్ధంకి రాజా యోనా, కర్నె శీరిష అలియాస్ బర్కెలక్క తదితరులు పాల్గొన్నారు.

## కరక గూడెంలో ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ రేగా కాళిక



**భద్రాద్రి కొత్తగూడెం, క్విక్ టుడే :** ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో ఏర్పాటుచేసిన భద్రాచలం మిమ్స్ హాస్పిటల్ డా,,మోహన్ రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంకు అపూర్వస్పందన లభించింది. ఈ శిబిరానికి సుమారు 500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక ముఖ్యఅతిథిగా పాల్గొన్ని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏజెన్సీలలో పేద ప్రజలకు మిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత సేవలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డా,,కావ్య,కరకగూడెం వైస్ ఎంపీపీ శైలజ,సమాత్ భట్టుపల్లి మాజీ సర్పంచు పోలెబోయిన శ్రీవాణి,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘన స్వాగతం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కుంభం రామ్ రెడ్డి నల్గొండ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ పక్షాన బొమ్మపాల గిరిబాబు పుష్పగుచ్ఛం అందజేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుంభం రామ్ రెడ్డి మాట్లాడుతూ మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ను భారతదేశం వ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించే విధంగా మా యొక్క కార్యచరణ ఉంటుందని, అన్ని రాష్ట్రాల్లో ఈ యొక్క అసోసియేషన్ నిర్మాణం చేసే ప్రక్రియను మొదలు పెట్టామని తెలియజేశారు.

# బీజేపీ పార్టీకి సైనికుడిల పనిచేస్తా

### నల్లగొండ జిల్లా బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** బీజేపీ నల్లగొండ జిల్లా ముఖ్య అధికార ప్రతినిధిగా నన్ను బీజేపీ అధిష్టానం, బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక కృతజ్ఞత అభివందనాలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో, నాకు అప్పగించిన ముఖ్య అధికార ప్రతినిధి పదవిని, నా శక్తి వంచన లేకుండా బీజేపీ పార్టీ బలోపేతం కోసం కష్ట పడి ఒక సైనికుడిగా పనిచేస్తానని వెల్లడించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అధికారమే లక్షంగా బీజేపీ నాయకులను, కార్యకర్తలను అందరిని కలుపుకొనిపోతూ ఎల్లప్పుడూ పార్టీ కీ అందుబాటులో ఉంటానని తెలిపారు. బీజేపీ పార్టీ పిలుపు నిచ్చే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని.. ప్రజల్లోకి బీజేపీ పార్టీ ని, కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలను ప్రజల్లోకీ విత్రుతంగా తీసుకువెళతానని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి, నాకు సహ కరించిన ప్రతి ఒక్క బీజేపీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ చెల్లించాలి

### 12న మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా : సీఐటీయూ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే)** : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న 110 మంది కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్లో నల్లగొండ మున్సిపాలిటీలోని పిఎఫ్, ఈఎస్ఐ అమలు కానీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ విభాగాలలో పనిచేస్తున్నారని అన్నారు .వారికి నేటికి పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించకపోవడం తీవ్ర విచారకరమని అన్నారు. 110 మంది కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చెల్లించకపోవడానికి గల కారణాలను మున్సిపల్ అధికారులు చెప్పలేక దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే 110 మంది మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చెల్లించాలని,మార్చి 12న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి 110 మంది మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలని లేనియెడల దిశల వారి ఆందోళన నిర్వహించి అందరి కార్మికుల సహకారంతో సమ్మె కైనా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంధమల్ల సునీత, గోవుల విజయ, కుంచెం మహేష్, సుంకరబోయిన యాదయ్య, జ్యోతి ,పార్వతమ్మ, రాణి, పరుశరాములు, తిరుమలేశ్వరి, ముత్తమ్మ, కత్తుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆమె జయంతి కార్యక్రమాన్ని జాతీయ ఉపాధ్యాయురాలి దినోత్సవం గా ప్రకటించాలని ఆయన కోరారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను నూతనంగా ఏర్పడ్డ అసెంబ్లీ, పార్లమెంట్ భవన్లల్లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆమె ఆశయాలను తెలుగుదేశం పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అండెం తిరుపతయ్య గౌడ్ మంగళపల్లి వెంకటేశం జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీ ప్రమోషన్ల షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేయాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :**
ఉపాధ్యాయుల ప్రమోషన్లపై కోర్టులో స్టే వున్నదని, అది, సోమవారం వేకేట్ అయ్యే అవకాశం ఉన్నదని, వెంటనే ఎలక్షన్ కోడ్ రాకముందే ప్రమోషన్ బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి. జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరాం సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తపస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యనిర్వాహకవర్గ సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 4 డి ఏ లు, అన్ని రకాల




జిపిఎఫ్, మెడికల్ బిల్ విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కేజీవీబీ, ఎంఐఎస్, ఎల్ డి ఏ,ఐఆర్పి కేజీబీవీబీ ఉపాధ్యాయులకు ఎమ్ టీ ఎమ్ స్కేలు అమలు చేయాలని కోరారు. జిల్లాప్రధాన కార్యదర్శి బొలిశెట్టి భిక్షపతి మాట్లాడుతూ.. సకాలంలో పి ఆర్ సి నివేదిక ఆమోదించి పిఆర్సి అమలు చేయాలని, పాఠశాలలో స్కావెంజర్లు నియమించాలని కోరారు. పాఠశాల కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తులసి, డి.వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, శంకరాచారి, అమృతా రెడ్డి, మల్లికార్జున్, సుధాకర్, వేణు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై పెరిగిన అత్యాచారాలు

### స్త్రీ పురుష సమానత్వ సాధనకై పోరాడాలి
### సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని చాటాలి
### కేవీపీఎస్ మహిళా సదస్సులో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు







**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి10 (క్విక్ టుడే) :**
పని గంటల తగ్గింపు, ఓటు హక్కు, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం నాడు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట యోధురాలు క్లారా జేటికిన్ స్ఫూర్తితో నేడు బీజేపీ పాలనలో మహిళలపై పెరుగుతున్న హింస కు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.ఆదివారం నల్గొండ అంబేద్కర్ భవన్ లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవ జిల్లా సధస్సు నిర్వహించారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిరెక్క రాధిక అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. మహిళలను అన్ని మతాలు ద్వితీయ శ్రేణి పౌరురాలుగా అణిచివేశాయన్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి పిలవకుండా అవమానించడం దేశం కళ్లారా చూసిందన్నారు. మహిళలలో భారతదేశం తరపున ఒలంపిక్స్ లో పాల్గొని బంగారు పతకాలు తెచ్చిన వారి మీద రెజ్లింగ్ కమిటీ అధ్యక్షు బ్రిజ్ భూషణ్ సింగ్ చేసిన అత్యాచారాలు చేశాడని చెప్పారు బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై 250శాతం హింస పెరిగిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్ లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించారని చెప్పారు. బేటి బచావో బేటి పడావో పేరుతో కార్యక్రమాలు ఏర్పాటు చేశాం అని చెప్పుకునేవారు మహిళలు బాలికలు ఉపయోగించే సేఫ్టీన్ నాప్కిన్సు పైన జిఎస్టి మోత మోగించారని చెప్పారు. 1910మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురైనారని చెప్పారు. వారి పోరాట తెగువతో ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయని చెప్పారు ఆ వెలుగులోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మహిళ ఓట్ల కోసం చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్ తెచ్చారని మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే సంపూర్ణ మెజారిటీ ఉన్నప్పటికీ ఎందుకు బిల్ పాస్ చేయలేదని విమర్శించారు.532 మంది ఉన్న పార్లమెంట్ లో 271మంది మహిళ ఎంపీలు ఉండాలని, కేవలం 78 మంది ఉన్నారని చెప్పారు. నాటి రష్యా సోషలిస్టు ప్రభుత్వం అండతో హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వీర నారీ ఐలమ్మ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఐద్వా జిల్లా ప్రదాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. బాలిక చదువు మొత్తం సమాజానికి వెలుగునిస్తుందన్నారు గాంధీ నాడు అర్ధరాత్రి స్త్రీ ఒంటరిగా నడిచి వచ్చినప్పుడే అసలైన స్వాతంత్రం అని పేర్కొంటే నేడు పట్ట పగలు స్త్రీలు రోడ్డుపై నడవలేని పరిస్థితులు దాపురించయని చెప్పారు మహిళా సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు మహిళలలో దళిత మహిళలు మరింతగా సామాజిక అణిచివేతను ఎదుర్కొంటారని ఆమె చెప్పారు స్త్రీ పురుష సమానత్వం కోసం ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రణయ్ కుల దురహంకార హత్య సందర్భంగా కెవిపిఎస్ విరోచిత పోరాటం కొనసాగించిందన్నారు. మహిళలందరినీ సంఘటితం చేసి వారి హక్కుల కోసం కెవిపిఎస్ ఉద్యమిస్తుందన్నారు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో జిల్లాలో మహిళలు అందరినీ ఐక్యం చేసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్ బొల్లు రవీందర్ గారె నరసింహ కోడి రెక్క మల్లన్న ఒంటెపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు చిలుముల రామస్వామి తక్కెళ్ళపల్లి శ్యామ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా కమిటీ నాయకులు దండంపల్లి సత్తయ్య మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ అనంతరం వివిధ కార్మికులను సన్మానించారు. గ్రామపంచాయతీ కార్మికులు లింగమ్మ, నాగమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు బొప్పని గోవర్ధనమ్మ, జాగటి లక్ష్మమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం మహిళ ఏర్పుల జ్యోతి, ఉపాధి హామీ కూలీలు గోలి వెంకటమ్మ, విజయ మున్సిపల్ కార్మికులు దర్శనం ఎల్లమ్మ, అంజమ్మ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, బొల్లేపల్లి మంజుల, సుజాత, పార్వతి, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలో మై చోటా స్కూల్ ప్రథమ వార్షికోత్సవం





**నలగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** నల్లగొండలో మై చోటా స్కూల్ తమ మొదటి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సంవత్సరం జాతీయ విద్యా విధానం ఆధారంగా ఆసక్తి కరమైన, ప్రభావవంతమైన విద్యను అందించడంలో విజయవంతమైంది. ఈ వేడుకలకు డైరెక్టర్ మహ్మద్ అజహర్ అలీ నాయకత్వం వహించారు. ప్రధానోపాధ్యాయురాలు షిరీన్, ఇన్‌చార్జ్ బాగిడి సప్నాతో పాటు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు రమా, రమ్య, సానియా, ఆర్షియా, సంధ్య లు విద్యార్థులతో కలిసి అద్భుతమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి కృషి చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభను చూపించే వివిధ రకాల ప్రదర్శనలు ఉన్నాయి. ఇందులో ఆకట్టుకునే నృత్యాలు, వినోదాత్మక స్కిట్‌లు, విద్యార్థులచే స్వయంగా ఇవ్వబడిన హృద్యమైన ప్రసంగాలు ఉన్నాయి. చివరిగా జరిగిన అవార్డుల ప్రదాన కార్యక్రమం విద్యార్థుల ఘనతలను గుర్తించింది, ఈ వేడుకలు గర్వం, ఆనందంతో నిండి ఉన్నాయి. మరుసటి సంవత్సరం మరింత ఉత్సాహకరమైన విషయాలకు సిద్ధంగా ఉండండి! మై చోటా స్కూల్ 3డీ వీడియో తరగతులు, ప్రత్యేక ఆర్ట్ మరియు క్రాఫ్ట్ తరగతులు మరియు అద్భుతమైన శిక్షకుడు నేతృత్వంలో అంతర్జాతీయ క్రీడా అకాడమీని ప్రారంభిస్తోంది! ఇది విద్యార్థులకు నేర్చుకోవడానికి మరియు వారి ఆసక్తులను అన్వేషించడానికి మరింత అవకాశాలను అందిస్తుంది.

# లీగ్ పోటీలను క్రీడాకారులందరూ వినియోగించుకోవాలి : ఎస్.కే రహీం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫుట్బాల్ క్రీడాకారుల అభివృద్ధి కోసం క్రీడాకారులను వెలికి తీసే పనిలో భాగంగా, మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం సి ఎస్ ఎల్ ఫుట్బాల్ లీగ్స్ నిర్వహిస్తున్నామని తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ పాల గిరిబాబు తెలిపారు. ఈ లీగ్స్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 70 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇది క్లబ్ హెడ్ కోచ్ మద్ది కరుణాకర్ సారధ్యంలో ప్రతి ఆదివారం కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ ఫిజికల్ డైరెక్టర్ దగ్గుపాటి విమల క్రీడాకారులకు అరటి పండ్లను స్పాన్సర్ చేశారు. ఈ లీగ్స్ పోటీల కార్యక్రమానికి ఫ్రీడమ్ క్రికెట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎస్ కే రహీం ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ.. ఫుట్బాల్ క్రీడాకారులని ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ఫుట్బాల్ లీగ్ పోటీలను నిర్వహించడం ఎంతో గర్వకారణం అని దీనిని క్రీడాకారులందరూ ఉపయోగించుకొని, వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని డెవలప్మెంట్ చేసుకోవాలని తెలిపారు. క్లబ్ హెడ్ కోచ్ మద్ది కరుణాకర్ మాట్లాడుతూ.. ఈ లీగ్స్ కాంపిటీషన్స్ ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నామని, ఈ లీగ్స్ లో పాల్గొన్న క్రీడాకారులు ఎంతో నైపుణ్యంతో, మెలకువలు నేర్చుకొని ఫుట్బాల్ క్రీడలో రాటుదేరుతున్నారని, ఇది రాబోయే రోజులలో జాతీయస్థాయిలో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, మారుమూల గ్రామ ఫుట్బాల్ క్రీడాకారులు కూడా ఈ పోటీల్లో పాల్గొనటానికి ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యావర్, గణేష్, శ్రవణ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్యారమ్స్ పోటీల్లో సత్తా చాటిన సీనియర్ సిటిజన్స్



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్ పోటీలలో సీనియర్ సిటీజన్స్ ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాను చాటారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అంతర్జాతీయ క్యారమ్స్ ఆటగాడు కే.శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ ఆటల పోటీలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.నర్సిరెడ్డి, జనరల్ సెక్రటరీ పి.రవీందర్ రెడ్డి, బొందుగుల కృష్ణ రెడ్డి, సధానంద్, సావిత్రి, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి దగ్గర చదును చేయించిన గుండాల గ్రామ యువకులు



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని నూనెగూడెం వెళ్లే బ్రిడ్జి దగ్గర రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉంది. కాగా అధికారులు ఎవరూ.. పట్టించుకోక పోవడంతో గుండాల గ్రామానికి చెందిన యువకులు స్పందించి మట్టి పోసి రోడ్డును డోజర్ తో చదును చేయించారు. గుండాల గ్రామానికి చెందిన అన్నేపర్తి రాజు, అన్నేపర్తి నాగరాజు ఈ పని సొంతంగా చేపట్టారు. దీంతో వీరిని బాటసారులు గుండాల, నూనెగూడెం గ్రామ ప్రజలు అభినందించారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్. ఆలేరు ఎమ్మెల్యే



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీసీ రోడ్ల ను ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలంలోని చోల్లేరు, మర్రిగూడెం, రామాజీ పేట,చిన్న కందుకూరు, బహుపేట, యసాజిగూడెం, కుమ్మరిగుడేం, గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్లను బీర్ల ఐలయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.

# శానంపూడి సైదిరెడ్డికి నల్లగొండ పార్లమెంట్ టికెట్ ఇవ్వొద్దు

## బిజెపి నాయకులు పాలకూరి రవి గౌడ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (క్విక్ టుడే) :** హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బిజెపిలో చేరడం సంతోషమేనని, అవకాశాల కోసం బిజెపిలో చేరిన వారికి ఎంపీ టికెట్ ఇవ్వవద్దని బిజెపి నాయకులు పాలకూరి రవి గౌడ్ కోరారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీలో కొత్తగా చేరిన వారికి టికెట్ ఇస్తే , గత 30 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో జాతీయ భావజాలాలు కలిగిన నాయకులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. దయచేసి హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి నల్గొండ పార్లమెంట్ టికెట్ ఇవ్వద్దని బిజెపి నాయకులు పాలకూరి రవి గౌడ్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.

# మంత్రిపొన్నం ప్రభాకర్ కు గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కరీంనగర్:** వి కన్వెన్షన్ లో గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని అడ్డుపెట్టి తెలంగాణ బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి మంత్రిగా అవకాశం రావడం పట్ల ఒక సాధారణ గీత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థాయికి ఎదగడం పట్ల వారు కొనియాడారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ఎదిగిన వ్యక్తి అని ఉమ్మడి రాష్ట్రంలో మార్క్ఫెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యునిగా 42 మంది పార్లమెంట్ సభ్యులకు కన్వీనర్ గా వ్యవహరించి అనేక పదవులను అలంకరించి కరీంనగర్లో పాస్ పోర్ట్ కేంద్రకార్యాలయం, ఎఫ్ ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం రైల్వే లైన్ పునరుద్ధరణ పనులు తిరుపతికి ప్రత్యేక రైలు, కరీంనగర్లో సిటీ బస్సులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ప్రభాకర్ అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రమంత్రిగా ఆర్టీసీని ముందుకు తీసుకెళ్ళుటకు కృషి చేయాలని ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడతాడని, బీసీల సంక్షేమ పథకాలు ప్రతి పేద బీసీకి అందెందుకు ప్రభాకర్ కుజ్జేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఆత్మీయ సన్మానం.... స్థానిక వి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి గౌడ సోదరులు వేలాదిగా తరలివచ్చారు... మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కీ గౌడ కులస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సన్మానం చేశారు... ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు గొడిశల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు, పేరం శివ నాగేశ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రామచంద్ర గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పొన్నం శ్రీధర్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గొడిశల రమేశ్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, గౌడ సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆదర్శ గ్రూప్స్ చైర్మన్ బూరుగు సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు అభినందనలు తెలిపినారు.....

# పారిశుధ్య కార్మికుల బాధను పట్టించుకునే నాధుడే లేడా

**హుస్నాబాద్ రూరల్ :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్ల కుంట గ్రామ పారిశుధ్య కార్మికులకు తమ జీవితాలు రాక 18 నెలలు అవుతుంది అని వారి ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో ప్రొద్దున నాలుగు గంటలకు లేచి ఊరికి మంచినీరు పంపు పెట్టి గ్రామం మొత్తం సీసీ రోడ్లు శుభ్రం చేసి గ్రామంలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన మట్టిని తీయడం అట్టి మట్టిని డంపింగ్ యార్డ్ కు తరలించడం ఊరిలో వీధిలైట్లు వేయడం ఇలా ప్రొద్దున లేచిన నుండి రాత్రి వరకు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే మాకు గత 18 నెలలుగా జీతాలు రావడం లేదు అక్కన్నపేట ఎంపీడీవో గారికి చెప్పడం జరిగింది అతను కూడా స్పందించలేదు మా గ్రామ కార్యదర్శి గారికి చెప్పడం జరిగింది ఎప్పుడు అడిగినా గ్రామపంచాయతీలో డబ్బులు లేవు ప్రతి మీటింగ్ లో మీ జీతాల గురించి చెబుతున్న అని సమాధానం చెబుతున్నాడుబెజ్జంకి చంద్రం

కాశపాక రాజు అను మేము జీతాలు రాక మా ఆడవారు కూలికి పోయే డబ్బులతో బియ్యం కొనుక్కు వచ్చి ఇల్లు గడపడం జరుగుతుంది రెక్క ఆడుతే గాని డొక్కా ఆడని బతుకులు మావి..

పారిశుద్ధ కార్మికుల బాధ పట్టించుకునే నాధుడే లేడు మా జీతాలు మాకు వస్తేనే మేము గ్రామంలో పని చేస్తాము లేకుంటే త్వరలోనే మంచి నీటి పంపు డ్రైవర్ మరియు సఫాయి పనులు మానుకుంటాము అని వారి బాధ తెలిపారు

# ఉదారతను చాటుకున్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ న్యూస్ మార్చి 10** వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పలు కార్యక్రమాల్లో పాల్గొని హైదరాబాద్ వెళుతున్న మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి పడిపోయిన క్షతగాత్రులను చూసి ఆగిన అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు అంబులెన్స్ వచ్చి హాస్పిటల్ తీసుకెళ్లే వరకు అక్కడే ఉండి స్థానిక పోలీసులను పంపించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు

# భవిష్యత్తు మనదే

**వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్స్ మరుపల్ల రవి హైదరాబాద్ నంది నగర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది.**

**హైదరాబాద్ న్యూస్ మార్చి 10** ఈ సందర్భంగా కెసిఆర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకం మనతోనే ఉన్నారని పార్టీ నుండి పోయేవారిని పోనియ్యండి ఈ సమయంలో పార్టీలో నిలబడిన వారినికే భవిష్యత్తు ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజం అని రెట్టింపి స్పీడ్ లో తిరిగి మళ్ళీ ప్రజల ఆశీర్వాదం పొంది బంగారు తెలంగాణను నిర్మించుకుందాం అని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరు కష్టపడి పని చేయాలనీ అన్ని జిల్లాలకు వస్తానని, పార్టీని ప్రతిష్టంగా నిర్మాణం చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాసూద్, కార్పొరేటర్స్ మరుపల్లి రవి, పల్లం పద్మా రవి, సిద్ధం రాజు, బోగి సువర్ణ సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లోనూ మహిళల పాత్ర కీలకం

## పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** ఉప్పల్ డిపో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి హెూటల్ ఎస్‌వీఎం గ్రాండ్ హెూటల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో అన్నిరంగాల్లోనూ మహిళల పాత్ర కీలకంగా ఉందన్నారు. విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో దూసు కెళ్తున్నారని, అదే స్ఫూర్తితో రాజకీయ, వ్యాపార రంగాల్లో ఎదగాలని అకాంక్షించారు. సమాజం బాగుపడాలంటే మహిళల వల్లే సాధ్యమవుతుందని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి. శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఏ.వనజ తాషి, శ్రీదేవి , %+%. విజయలక్ష్మి ,గీత, రూహి,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# 61, కేజీల గంజాయిని పట్టుకున్న జూలూరుపాడు పోలీసులు

**జూలూరుపాడు మార్చి, 10:** ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయితో కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వైపుకి వస్తున్నారన్ననమ్మ దగిన సమాచారం రాగా ,అట్టి సమాచారం పై జూలూరుపాడు ఇంచార్జ్ ఎస్సై మాచినేని రవి తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనా తనిఖీలు చేస్తుండగా కారులో ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయితో పట్టుబడినారు. వారి వివరాలు తెలుసుకొనగా దత్తాత్రేయ ఉపాధ్యాయ తండ్రి పేరు అశోక్ కుమార్ ,గోషా మహల్,హైదరాబాద్ .రెండో వ్యక్తి పేరు రామారావు బిలాదర్, తండ్రి పేరు శివాజీ రావు,గోషామహల్, హైదరాబాద్ అని తెలిపినారు.గంజాయితో పట్టుబడిన వారి వద్ద నుండి 61కేజీల గంజాయిని, మూడు సెల్ఫోన్లను,మరియు మారుతి బెలోనో కారును స్వాధీనపరుచుకున్నారు

# మమ్మేలు మల్లన్న చల్లంగా సూడంగా...

**మా నీలం మధన్న జాతరకు రావంగా... జై మల్లన్న, జయహెూ మదన్న..**
**సాదుల్ నగర్ జాతరలో మార్మోగిన నినాదాలు.. నీలం మధుకు అపూర్వ స్వాగతం పలికిన వందలాది మంది యువకులు**



**పటాన్ చేరు** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఎక్కడికి వెళ్లినా ప్రధానంగా యువత అపూర్వ స్వాగతం పలుకుతుంది. నర్సాపూర్ నియోజక వర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా యువకులు వందలాదిగా తరలి వచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. హత్నూర మండలంలోని సాదుల్ నగర్ గ్రామములో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నీలం మధు పార్టీ నాయకులు, సన్నిహితులతో కలసి వెళ్ళారు. గ్రామానికి చెందిన పెద్దలు, ఆలయ నిర్వాహకులు, యువకులు మధు కు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా మల్లన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బజనలు చేస్తూ నీలం మదన్న జయహెూ అంటూ యువకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా మధు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మధును సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో హత్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,గ్రామ అధ్యక్షులు బిక్షపతి, తలరి ప్రసాద్,యాదగిరి, సంతోష్ గౌడ్,మల్లేశం,నరేందర్,ప్రసాద్,మహేష్, రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు,కార్యకర్తలు, ఎన్,ఎం,ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఆఫ్ జిపి సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్



**కరీంనగర్:** గిద్ద పెరుమాల స్వామి టెంపుల్ గ్రౌండ్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ టీం జిపి విన్నర్ కప్ రన్నర్ కప్ అనిల్ నాయక్ టీం ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ యూనిటీ ద్వారా మంచి స్నేహ సంబంధాలు పెంచుకో క్రీడా స్ఫూర్తితో ముందుకు పోవాలని క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలియ జేయడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సన్నీ శివ రాజ్ ఈ కార్యక్ర మంలో బండారి మారుతి ఇమ్రాన్ దేవేందర్ హరీష్ శనవాస్ అరుణ్ కుమార్

# ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు



**కరీంనగర్:** శ్రీ శ్రీ శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 647 జయంతి ఉత్స వాలు ఆదివారం కరీంనగర్ పట్టణం లోని సమగర సంఘం భవనం లో ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల సందర్భంగా, అన్నదాన కార్యక్రమం జరిగింది. పట్ట ణ సమగర సంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు అలిసేరి శ్యామ్, కార్యదర్శి దొంతుల శ్రీనివాస్, నవీన్, సురేష్, అశోక్, ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిధులుగా దేవరకొండఅజయ్,చంద్రగిరి వీర్రాజు,కానుకుర్తీ కిషన్, పాల్గొన్నారు

# మేము సైతం యువసేన ఫౌండేషన్



**కరీంనగర్:** మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది అనాధ పిల్లల ఆశ్రమంలో పిల్లలకి స్కూల్ పాడ్స్ స్వీట్స్ అల్పాహారం పంపిణీ పెన్సిల్ స్కేల్స్ పెన్సిల్స్ ఇవ్వడం మరియు ఎండాకాలం కావున వారి యొక్క అవసరాల నిమిత్తం వృద్ధాశ్రమంలో ఫ్యాన్ డొనేట్ చేయడం జరిగింది మరియు మరొక వృద్ధాశ్రమంలో వారి అవసరాల నిమిత్తం మరొక ఫ్యాన్ మరియు వాళ్ళకి బిస్కెట్స్ ఫ్రూట్స్ ఇవ్వడం జరిగింది ఈరోజు దాత సాయి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ విక్రమ్ రంజిత్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పార్లమెంట్ లో వినోద్ కుమార్ మాట్లాడి సాధించేదేమిటి

**కరీంనగర్- జగిత్యాల, కరీంనగర్--వరంగల్, ఎల్కతుర్తి - సిద్ధిపేట రోడ్ల విస్తరణకు నిధులెందుకు తేలేదు?**
**ఆ రోడ్ల విస్తరణ కోసం రూ.వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన**
**కరీంనగర్ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం రూ.12 వేల కోట్లు వెచ్చించింది**
**ప్రజల కోసం నిరంతరం కొట్లాడిన**
**6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేశాకే ఓట్లు అడగాలని కాంగ్రెస్ ను నిలదీయండి**
**రాముడి పేరు వింటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వణుకుపుడుతోంది**
**బాంబులు పేల్చే పీఎఫ్ఐకి పైసలిచ్చిన చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలది**
**పార్లమెంట్ లో వినోద్ కుమార్ మాట్లాడి సాధించేదేమిటి**
**కొడిమ్యాల ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**
**కొడిమ్యాలలో పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు**





**కొడిమ్యాల:** పార్లమెంట్ లో తాను ఏనాడూ మాట్లాడలేదని, ఒక్క పైసా తీసుకురాలేదంటూ కేటీఆర్ పచ్చి అబద్ధాలాడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు. కేటీఆర్ కు కళ్లు దొబ్బాయని, ఒక్క పార్లమెంట్ రికార్డులు చూసుకోవాలని సూచించారు. పార్లమెంట్ లో నిరంతరం వినోద్ కుమార్ మాట్లాడారని కండకావరమెక్కి మాట్లాడుతున్న కేటీఆర్ మరి వినోద్ కుమార్ సాధించేదేమిటో చెప్పాలన్నారు. కరీంనగర్- జగిత్యాల, కరీంనగర్--వరంగల్, ఎల్కతుర్తి - సిద్ధిపేట రోడ్ల విస్తరణకు నిధులెందుకు తేలేదని ప్రశ్నించారు. ఆయా రోడ్ల విస్తరణకు రూ.వేల కోట్లు తీసుకొచ్చింది తానేననే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను సంపూర్తిగా అమలు చేసిన తరువాతే ఓట్లు అడగాలంటూ కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశంలో బాంబులు పెట్టి పేల్చి అల్లర్లు సృష్టించే పీఎఫ్ఐ నేతలకు పోటీపడి పైసలిచ్చిన చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలదని మండిపడ్డారప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో పర్యటిస్తున్న బండి సంజయ్ ఈరోజు సాయంత్రం కొడిమ్యాల మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి పూలు చల్లి, టపాసులు పేల్చి, హారతి పట్టి బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారితో కలిసి పాదయాత్ర చేసిన బండి సంజయ్ అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# సంఘాలు సభ్యుల సంక్షేమమే పరమావధిగా పనిచేయాలి

**ప్రాథమిక సభ్యుల సంక్షేమాన్ని విస్మరించే సంఘం ఏది కూడా దీర్ఘకాలంలో మనుగడ సాగించలేదు**
**నాగరాజు క్యాన్సర్ చికిత్స కోసం ఇప్పటికే ఏఐజి, కిమ్స్ ఆసుపత్రులలో 24 లక్షలకు పైగా ఖర్చు**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లోక సభ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి నాగరాజు కుటుంబ పరిస్థితిని తీసుకెళ్తా**
**తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ,**



**ఎల్లారెడ్డిపేట మార్చి 10 :** సంఘాలు సభ్యుల సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని, ప్రాథమిక సభ్యుల సంక్షేమాన్ని విస్మరించే సంఘం ఏది కూడా దీర్ఘకాలంలో మనుగడ సాగించలేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ చేపూరి నాగరాజును అతని కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ , సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కాంభోజ ముత్యం, కోశాధికారి గంగు సతీష్, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి మాజిద్, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి స్వామితో కలిసి పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజు క్యాన్సర్ చికిత్స కోసం ఇప్పటికే ఏఐజి, కిమ్స్ ఆసుపత్రులలో 24 లక్షలకు పైగా ఖర్చు చేయాల్సి వచ్చిందని తెలిపారు. సొంత ఇల్లు కానీ, ఆర్థిక వనరులు కానీ లేని నాగరాజు కుటుంబానికి క్యాన్సర్ చికిత్స భారంగా పరిణమించిందన్నారు.

అటు ప్రెస్ అకాడమీ తరఫున, ప్రభుత్వం తరఫున నాగరాజు తదుపరి వైద్య పరీక్షల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లోక సభ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌దృష్టికి నాగరాజు కుటుంబ పరిస్థితిని తీసుకువెళ్లి వారికి తగు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణలోని నిరుపేద జర్నలిస్టుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన వైద్యం అందే విధంగా ఆరోగ్య బీమా పాలసీ రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇందుకోసం జర్నలిస్టు సంఘాలు ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లాల విభజన అనంతరం జర్నలిస్టు సంఘాలు నిస్తేజంగా మారిపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
తమ సంఘాల్లోని ప్రాథమిక సభ్యులను ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లా శాఖల కార్యవర్గంపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు బండారి బాల్ రెడ్డి, జిల్లా ఇ సి మెంబర్ కట్టెల బాబు, కోశాధికారి కందుకూరి రవి, ప్రతినిధులు కోండ్లేపు జగదీశ్ , శ్రీ రామోజీ దేవరాజు ,చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు,

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్







**కరీంనగర్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాకు మా గౌడ సంఘం తో పాటు పద్మశాలి సంఘం ఆడపడుచులు అంటే కూడా చాలా గౌరవం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపడుచులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ బస్సులో ఉచిత ప్రయాణాలు కూడా మహిళలకు అందించడం జరిగిందని ఇకముందు కూడా మహిళ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడతామని తెలిపారు. చేనేత కార్మికుల ఐక్యత కోసం నేనెప్పుడూ ముందుంటానని మీకు ఎలాంటి సమస్య వచ్చిన నా దగ్గరికి రావచ్చని ఆయన అన్నారు. పద్మశాలి సంఘానికి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు తాను ఎంతో కృషి చేశానని ఇకముందు కూడా మంత్రిగా నా బాధ్యతలను నిర్వహిస్తూ పద్మశాలి సంఘాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. మహిళా దినోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తెలంగాణ చేనేత కార్మికుల సమస్య పట్ల చిత్తశుద్ధితో ఉన్నారని మీ సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అంతరం మంత్రి మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక కార్యనిర్వాహణాధికారి కోటిపల్లి సదానందం కోశాధికారి చిలువేరు గణేష్, రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్, జడల చిరంజీవి, భాస్కర్, రావిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు మంచి కట్ల కోటేశ్వర్ మహిళ నాయకురాలు గుడా లావణ్య, చిందం సునీత, పోచం సునీత, కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ, అందే జ్యోతి, కృష్ణవేణి, బుర్ర మల్లేశం, స్వర్గం మల్లేశం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు మార్గదర్శకాలు ఇవే..




**ఖమ్మం :** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల అమల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈ నెల 11న భద్రాద్రి జిల్లాలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు ముఖ్యంత్రి అధికారులకు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. 4 దశల్లో ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఈ పథకం కింద లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ దశల ఆధారంగా అధికారుల పరిశీలన అనంతరం ఆధార్ నెంబర్ మేరకు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఆ మొత్తాన్నిప్రభుత్వం జమ చేయనున్నది. ఇంటి స్థలం ఉన్న వారు ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీనిని రాయితీ రూపంలో లబ్ధిదారుడికి అందిస్తారు. స్థలం లేని వారికి కూడా ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మాణానికి అంతే మొత్తాన్ని అందజేస్తారు. అయితే తొలి దశలో సొంత ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకాన్ని సోమవారం భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సైతం అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయి. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల నుంచి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఏటా 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,16,500 ఇళ్లు కేటాయిస్తుంది. మిగిలిన 33,500 ఇండ్లను రాష్ట్ర రిజర్వు కోటా కింద ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించింది.

లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు 4 దశల్లో ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేస్తుంది..

- బేస్ మెంట్ స్థాయిలో రూ.లక్ష
- రూఫ్ (పైకప్పు) స్థాయిలో రూ.లక్ష
- పైకప్పు నిర్మాణం తర్వాత రూ.2 లక్షలు
- ఇంటి నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష అందించనున్నారు. ప్రతి దశలోనూ అధికారులు పరిశీలన అనంతరం డబ్బు మంజురు చేస్తారు.

**లబ్ధిదారులుగా వీరే అర్హులు..**

- దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉండి, ఆహార భద్రత కార్డు (తెల్ల రేషన్ కార్డు) కలిగి ఉన్నవారిని అర్హులుగా ఎంపిక చేస్తారు.
- లబ్ధిదారునికి సొంత స్థలం ఉండాలి.
- గ్రామం లేదా పురపాలిక పరిధిలో ఇండ్లు నిర్మించుకునేవారికి అవకాశం.
- తాత్కాలిక ఇల్లు ఉండాలి. అంటే అది గుడిసె, గడ్డితో పైకప్పు, మట్టి గోడలతో నిర్మించినది అయి ఉండాలి. అలాంటి వారే ఈ పథకానికి అర్హులు.
- అద్దె ఇంట్లో ఉంటున్నా, వివాహమైనా, ఉమ్మడి కుటుంబంలో ఉంటున్నా లబ్ధిదారుడిగా ఎంపిక కావొచ్చు.
- ఒంటరి, వితంతు (విడోవర్) మహిళలూ అర్హులే.

**లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు ఇలా..**

- ఇందిరమ్మ ఇంటిని మహిళ పేరు మీదే మంజూరు చేస్తారు. ఇంట్లో వితంతు మహిళలు ఉంటే వారి పేరుమీద ఇచ్చేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.
- గ్రామ, వార్డు సభల్లో ఆమోదం పొందిన తర్వాతే లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేస్తారు.
- జిల్లా ఇంచార్జి మంత్రిని సంప్రదించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటిని మంజూరు చేస్తారు.
- లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రదర్శించాకే సమీక్షించి ఖరారు చేస్తారు.
- జిల్లాల్లో కలెక్టర్, గ్రేటర్ హైదరాబాద్ లో కమిషనర్ అధికారుల బృందాలు లబ్ధిదారుల అర్హతలను పరిశీలించిన అనంతరం ఎంపిక చేస్తారు. - 400 చదరపు అడుగుల్లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలి. కిచెన్, బాత్రూం సెపరేట్ గా ఉండాలి. ఆర్ సీసీ రూఫ్ తో ఇంటిని నిర్మించాలి.
- లబ్ధిదారుల జాబితాను గ్రామ వార్డు సభల్లో ప్రదర్శిస్తారు.